# జిత్తుల మారి

ఒకనాడు పార్వతి పరమశివుని "మాయ" అంటే ఏమిటని ప్రశ్నించెను. "నాతో భూలోకానికి వస్తే 'మాయ' అంటే ఏమిటో తెలియజేస్తాను" అని అన్నాడు పరమశివుడు. పార్వతీపరమేశ్వరులు భూలోకానికి బయలుదేరేరు. ఒక అడవిలో ఒక ఏనుగు చచ్చిపడి వుంది. ఆకలిబాధచే నకనకలాడుచున్న ఒకనక్క ఆహారంకోసం అడవిలోనికి వచ్చింది. చచ్చిన ఏనుగును చూచిన నక్కకు చాలా ఆనందం అయింది. ఏనుగు కడుపు వద్దకు వెళ్లి చిన్నకన్నం చేసి ఏనుగు కడుపులోనికి ప్రవేశించి లోపల మాంసం తృప్తిగా భుజించింది. ఆరు మాసములవరకు నేను ఆహారం కోసం తంటాలుపడనవసరం లేదని నక్క అనుకొంది. ఏనుగు కడుపులో మాంసం తినడం, అక్కడే నిద్రించడం, అవసరమైనప్పుడు కన్నం ద్వారా బయటకు రావడం, లోపలికి వెళ్ళడం ఈ విధంగా నక్క కులాసాగా కాలం గడుపుచుండెను. శీతాకాలం గడిచి వేసంగి ప్రవేశించింది. ఏనుగు కడుపుమీద వున్న కన్నము క్రమక్రమంగా చిన్నదైంది. ఈ సంగతి నక్క గ్రహించలేదు. ఆఖరికి కన్నము మూసుకొని ఉంది. మామూలు అలవాటుప్రకారం నక్క బయటకు రావడానికి ప్రయత్నించగా ఏ మార్గము కనిపించలేదు. పళ్ళతో కొరికినా మార్గం ఏర్పడలేదు. ఎండ వేడిమి తగులుటచే ఏనుగు కళేబరం గట్టిపడింది. నక్క ఏనుగు కడుపులో చిక్కుకుంది. నక్క బయటకు రాలేదు; లోపల వుండలేదు. ఏనుగుకడుపులోనుండి పెద్దగా మూల్గుచుండెను. పార్వతీపరమేశ్వరులు ఆ అడవిలోనికి వచ్చిరి.

"ఏమండీ ఎక్కడో మూలుగు వినబడుచున్నది. ఏమిటది?"

నిష్ఠల అప్పలనరసయ్య

"నేను యిక్కడే ఉంటాను. ఆ మూలుగు ఏమిటో నువ్వే చూచిరా!"

పార్వతి మూలుగు శబ్దము ననుసరించి బయలుదేరింది. చచ్చి పడి ఉన్న ఏనుగుకడుపులో నుండి మూలుగు వినబడుట గ్రహించెను.

"ఎవరు నాయనా నీవు? ఎందుకిలాగ మూలుగుతున్నావు?"

"నేను పరమశివుణ్ణి! శాపకారణముచే ఈ ఏనుగుకడుపులో ఉన్నాను."

"నీవు పరమశివుడివి కావు. మా ఆయన ఒక్కరే నిజమైన పరమశివుడు!"

"మీ ఆయన నిజమైన పరమశివుడు కాదు. నిజమైన పరమశివుడని నిరూపించితే నమ్ముతాను."

"భక్తుల కోర్కెలను చెల్లించే శక్తి వారికి ఉంది. ఎవరు ఏదికోరితే అది తప్పకుండా యిచ్చితీరుతారు!"

"నీ భర్త నిజమైన పరమశివుడైతే పెద్దవర్షం కురిపించాలి! అప్పుడు నీభర్త నిజమైనపరమశివుడని నమ్ముతాను."

స్త్రీలకు సహజమైన అనుమానమే పార్వతికి కల్గింది. కోపావేశంతో భర్తవద్దకు వెళ్లి జరిగిన సంగతి చెప్పి పెద్దవర్షం కురిపించమని కోరింది. ఈశ్వరుడు చిరునవ్వుతో వర్షం కురిపించాడు. పార్వతి ఏనుగు మృతకళేబరంవద్దకు వెళ్లింది. వర్షపు నీటికి గట్టిపడిన ఏనుగు కళేబరం మెత్తబడి కన్నం ఏర్పడింది. ఆ కన్నములోనుండి నక్క బావగారు బయటకు వచ్చారు.

"ఎవరు నువ్వు?" అని పార్వతి ప్రశ్నించింది.

"నేను శివుణ్ణీకాను! పరమ పరమశివుణ్ణీ కాను. జిత్తులమారితనంలో పేరుపొందిన జంబుకాన్ని. నన్ను చెరనుండి విడిపించినందులకు మీ మేలు మరిచిపోను. మరి నేను వెళ్ళొస్తాను" అంది నక్క!

ఈ మాయానాటకం చూచుచున్న ఈశ్వరుడు పార్వతితో,

# విందు

గ్రామస్థులు కొంతమంది సాయంత్రంపూట తీరిగ్గా రచ్చబండ మీద కూర్చొని లోకాభిరామాయణం చర్చించుకుంటున్నారు. దుకాణదారుడు తన స్వాతిశయం తెగ వెళ్లబోసుకుంటున్నాడు తాను ఎన్నో పుణ్యకార్యాలు చేశాననీ, యింకా ఎన్నో చేస్తాననీ, సాక్షాత్తూ ప్రభువువారి జనానాలోకే వెళ్లి పోయాననీ-చెబుతున్నాడు.

అక్కడున్న వాళ్లలో - కాళ్ళ కళ్లా అతి బీదవాడు-ఒకడికి యీ మాటలకు చిర్రెత్తుకొచ్చి 'ఓ! యిదీ ఓ పుణ్యకార్యమే! నేను తల్చుకుంటే, ప్రభువువారి పక్కనే కూర్చుని భోంచేస్తాను' అన్నాడు.

'ఏమిటీ అంటున్నావు? నీ జీవితంలో అసాధ్యమయిన విషయాన్ని గురించి అలక్ష్యంగా మాట్లాడుతున్నావు—' అన్నా డా దుకాణదారు.

'నా పల్సనక్తే, నా మాట, తమాషా చూస్తుంటాను.'

'నీతరంగాదు.'

ఇట్లా వాళ్లు చాలసేపు వాదించుకున్నారు. చివరకు పేదవాడు- 'ఊరికే వాళ్లాడుకు ప్రయోజనం ఏమిటి? ఇదిగో పందెం కాస్తున్నాను, నేనే ప్రభువువారితో విందారగిస్తే, నీ రెండు గుఱ్ఱాలనీ నాకిచ్చెయ్యాలి. నేను ఓడితే నీకు మూడుసంవత్సరాలపాటు దమ్మిడీ ప్రతిఫలం ఆశించకుండా ఊడిగం చేస్తాను' అన్నాడు.

## రామానుజాచార్య

దుకాణదారుకి పంతెం వచ్చింది. 'మంచిది-గుఱ్ఱాలే కాక దూడని కూడా యిచ్చేస్తాను, నువ్వే గెలిస్తే. యిక్కడున్న పెద్దమనుషులంతా సాక్ష్యం.'

అందరూ ఎవరిదారిని వాళ్లు వెళ్ళిపోయారు.

పేదవాడు ప్రభువువారిదగ్గరికి వెళ్లాడు. 'మీతో ఓ చిన్న రహస్యం మాట్లాడాలి. చూడండి, నా టోపీ అంతటి నిక్కు స్తసువర్ణం విలువ కొంత వుంటుందంటారు?'

ప్రభువువారు ఏమీ మాటాడ్లేదు. తక్షణం పిలిచి నౌకర్ని పిలిచారు-'అరే, యీయన గా-రెండు ప్రింకులు పట్టా - మా కిద్దరికీ భోజనం తయారు చెయ్యి... కూర్చోండి, కూర్చోండి బాబూ. యిదే మీ యిల్లు అనుకోండి. తీరుబడిగా భోంచేయండి.'

ప్రభువువారు పేదవాడిని గౌరవనీయమైన అతిథిగా ఆదరించారు. ఆయన ఎంతో ఓర్పుగా బంగారపు ముద్దను స్పృశించాలనే కోరికని అణుచుకుంటున్నారు.

'ఆ! ఇప్పుడు తొందరగా వెళ్లి సువర్ణఖండాన్ని పట్రాండి. మీకు కావల్సినంత భూమీ, వెండీ కూడా యిస్తాను.'

'అయ్యో, నాదగ్గర సువర్ణఖండం అంటూ ఏమీ లేదండీ. ఊరికే దాని ధర విచారిద్దామని వచ్చాను'

ప్రభువువారు రౌద్రులయ్యారు. 'అవతలికి పో, ఫూల్' అన్నారు.

'మీ అంతటివారు నన్ను గౌరవనీయమైన అతిథిగా చూసినప్పుడూ, ఆ దుకాణదారుడు ఈ విందుకోసం రెండు గుఱ్ఱాలూ, దూడని పందెం వొడ్డినప్పుడూ - యింక నే నెట్లా 'ఫూల్' నవుతాను?' అంటూ పేదవాడు మనసులో మురిసిపడుతూ వెళ్ళిపోయాడు.

['రష్యన్ జానపద సాహిత్యం' నుంచి] ★

---

"మాయ" అంటే ఏమిటో బోధపడిందా"? అని అన్నాడు.

పార్వతీపరమేశ్వరులు భూలోక సంచారం ముగించుకొని కైలాసానికి వెళ్లేరు! మనకథ కంచికి వెళ్లింది! ★